# టీయూడబ్ల్యూఐజేయూ జిల్లా కమిటీలో అందోల్‌కు సముచిత స్థానం






మంగళవారం 4 ఆగస్టు 2026 పేజీలు : 8

# ఎస్ఐఆర్ విజయవంతానికి రాజకీయ పార్టీల ప్రతినిధులు క్రియాశీలకంగా సహకరించాలి




**సంగారెడ్డి ప్రజా జ్యోతి ఆగస్టు 03:--**

జిల్లాలో జరుగుతున్న ఓటర్ల ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్) కార్యక్రమాన్ని పారదర్శకంగా, విజయవంతంగా పూర్తి చేయడంలో గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులు క్రియాశీలకంగా సహకరించాలని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ కోరారు. ఎన్నికల ప్రక్రియను మరింత పటిష్ఠంగా నిర్వహించేందుకు రాజకీయ పార్టీల సూచనలు, సహకారం ఎంతో కీలకమని ఆయన పేర్కొన్నారు. సోమవారం కలెక్టరేట్ మినీ సమావేశ మందిరంలో అడిషనల్ కలెక్టర్లు సంగీత, పాండుతో కలిసి గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులతో జిల్లా కలెక్టర్ ఎస్ఐఆర్ కార్యక్రమం పురోగతిపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లాలో జరుగుతున్న ఎస్ఐఆర్ ప్రక్రియ, డిజిటలైజేషన్ పురోగతి, ఓటరు జాబితా సవరణకు సంబంధించిన అంశాలపై రాజకీయ పార్టీల ప్రతినిధుల నుంచి అభిప్రాయాలు, సూచనలు స్వీకరించారు. - మిగతా3లో

# ఓటర్ల డిజిటలైజేషన్‌లో నాణ్యత, పర్యవేక్షణకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలి

**పోలింగ్ స్టేషన్ల హేతుబద్ధీకరణను పకడ్బందీగా చేపట్టాలి : జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్**

# ప్రజల సమస్యల సత్వర పరిష్కారానికి ప్రజావాణి కార్యక్రమం.

ఫిర్యాదుదారులతో ప్రత్యక్షంగా మాట్లాడి సమస్యలను అడిగి తెలుసుకున్న అదనపు ఎస్పీ.

ప్రతి ఫిర్యాదుపై నిష్పక్షపాత విచారణ జరిపి, బాధితులకు సత్వర న్యాయం అందేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచనలు

అదనపు ఎస్పీ చైతన్య రెడ్డి, ఐపీఎస్.




సంగారెడ్డి ప్రజా జ్యోతి ప్రతినిధి: జిల్లా ప్రజల సమస్యల సత్వర పరిష్కారానికి ప్రతి సోమవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో ప్రజావాణి కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని అదనపు ఎస్పీ చైతన్య రెడ్డి, ఐపీఎస్ తెలిపారు. ఈ రోజు ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా ప్రజల నుంచి ఫిర్యాదులను స్వీకరించి, ఫిర్యాదుదారులతో ప్రత్యక్షంగా మాట్లాడి వారి సమస్యలను ఓపికగా విన్నారు. అనంతరం సంబంధిత ఎస్‌హెచ్‌ఓలతో ఫోన్ ద్వారా మాట్లాడి సమస్యల వివరాలను తెలుసుకున్నారు. ప్రతి ఫిర్యాదుపై నిష్పక్షపాతంగా విచారణ జరిపి, బాధితులకు సత్వర న్యాయం అందేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. ఈ సందర్భంగా అదనపు ఎస్పీ మాట్లాడుతూ, స్థానిక పోలీస్ స్టేషన్లలో తమ సమస్యలకు పరిష్కారం లభించని పక్షంలో ప్రజలు ఎలాంటి భయాందోళనలకు గురికాకుండా, మధ్యవర్తుల ప్రమేయం లేకుండా నేరుగా జిల్లా పోలీస్ కార్యాలయంలో ప్రతి సోమవారం నిర్వహించే ప్రజావాణి కార్యక్రమాన్ని వినియోగించుకోవాలని సూచించారు. ప్రజావాణి ద్వారా అందిన ప్రతి ఫిర్యాదుపై జిల్లా పోలీస్ కార్యాలయం నుండి ప్రత్యేక పర్యవేక్షణ కొనసాగుతుందని, సమస్యల పరిష్కారానికి అవసరమైన చర్యలు తీసుకుంటామని అన్నారు. ప్రజలకు త్వరితగతిన, పారదర్శకంగా న్యాయం అందించడమే సంగారెడ్డి జిల్లా పోలీస్ శాఖ లక్ష్యమని అదనపు ఎస్పీ తెలియజేశారు.

# ప్రభుత్వ భూమినిమేస్తున్న ప్రైవేటు యజమానికంచె

**పర్యవేక్షించి పరిరక్షించే అధికారులు ఎంతెం తో వారి నిర్లక్ష్యం నిర్లక్ష్యం అంతంతే**

**జాగో తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు పి.రాములు నేత**



**జహీరాబాద్, ఆగస్టు 03(ప్రజా జ్యోతి న్యూస్)** పట్టణం నడిబొడ్డులో ఉన్న పాల శితిలీ కరణ కేంద్రం కు సంబంధించిన భూమిని దానికి పక్కనేఆనుకొని ఉన్న ప్రైవేట్ యాజమాన్యం రోజురోజుకు మేసుకుంటూలో లోపలికి వెళుతున్న పట్టించుకునే పరిస్థితి లేదు పైగా అక్రమార్కులకు కొమ్ము కాస్తూ ప్రభుత్వ భూములను కాపాడాల్సిన అధికారులు పాల శితిలి కర్ణ కేంద్రం అధికారులు ప్రైవేట్ యజమాన్యాలతో కుమ్మకై ప్రభుత్వ ఆస్తిని కాజేస్తున్న కూడా చూసి చూడనట్టు ఉంటూ ఆ స్థలంలో ఎలాంటి కట్టడాలు లేకున్నా సంబంధిత పురపాలక శాఖ అధికారులు కొన్ని రకాల నిర్మాణాలకు ముందే నిర్మాణాలు ఉన్నట్టు రికార్డులలో చూపించడానికి ప్రయత్నాలు కూడా చేస్తున్నట్టు జహీరాబాద్ ప్రజలు అక్కడక్కడ మాట్లాడుకుంటున్నారు. వాస్తవానికి రాబోయే రోజులలో ఈ యొక్క ఆస్తి అనేక రకాల ప్రజా ప్రయోజనాల కోసం పనికి వస్తుంది. ఇప్పటికే కొన్ని ప్రభుత్వ కార్యాలయాలకు పట్టణం నడిబొడ్డున ప్రజలందరికీ పనికిచ్చే విధంగా నిర్మాణం చేద్దామంటే గజం స్థలం లేకుంటా ఉన్నది ఇలాంటి పరిస్థితులలో రాబందుల లాగా ప్రభుత్వ ఆస్తులను రోజు రోజు కొంచెం కొంచెం ఆక్రమించుకునే అక్రమార్కుల చెర నుండి విడిపించి భవిష్యత్ తరాల ప్రజాప్రయోజనాల కోసం కాపాడాల్సిన అధికారులు అక్రమార్కు లకు అండగా నిలుస్తున్నట్టు పరిస్థితులు కనిపిస్తున్నాయి కొంతమంది అధికారులు మేము దాటేవరకు సహకరిస్తే సరిపోతుంది దాని తర్వాత హైడ్రాలాంటి అధికారులచే తిరిగి ఆస్తిని కాపాడుచులే అనుకుని అందినంత అందుకొని అక్రమార్కులకు సహకరిస్తున్నారు. ఇప్పటికే ఈ ప్రభుత్వ ఆస్తిని ఆక్రమించుకోవాలని చూస్తున్న యజమాని వారి ఆస్తికి తూర్పు వైపు సహజమైనటువంటి వరద కాలువను పూర్తిగా ఆక్రమించుకొని కొన్ని రకాల అక్రమ నిర్మాణాలు చేపట్టిన ఇరిగేషన్ శాఖ వారు చూసి చూడనట్టు ఉంటూ తమ నిర్లక్ష్యానికి తగు దక్షిణాలు స్వీకరిస్తూ అక్రమార్కులకు కనీసం కంటి తూడుపు ఉత్తరాలు కూడా ఇవ్వడం లేదు ఇలాంటి పరిస్థితులలో జహీరాబాద్ లో ఏవైనా ప్రకృతి విపత్తులు జరిగినప్పుడు ప్రజలను ప్రజల ఆస్తులను కాపాడే క్రమంలో చిత్ర విచిత్రాల వీరాంగాలు వేస్తూ ఉత్తమ నంది అవార్డులు వచ్చే విధంగా నటిస్తుంటారు. ఎవరైనా సామాన్య ప్రజలు ప్రశ్నిస్తే ఈ వ్యవస్థ అంతా కూడా రికార్డ్ చేసినాము సంబంధిత ఉన్నతాధికారులకు పంపినాము అని మౌఖిక సమాధానాలు ఇస్తూ ప్రజలను మభ్యపెడుతుంటారు ఈ ప్రైవేట్ వ్యక్తి భూమిలో నిర్మాణం చేసే నిర్మాణాలకు ప్రతి ఒక్క అధికారి పూర్తి సహకారం ఉంటుంది. వాస్తవానికి చెప్పాలి అంటే ఈ భూమిలో నిర్మిస్తున్న నిర్మాణాలలో నిర్వహిస్తున్నటువంటి సంస్థలు దుకాణంలో ఏవైనా ప్రమాదాలు జరిగితే ప్రమాదాలు నివారించడానికి ప్రభుత్వ నిబంధనలు ప్రకారం ఎలాంటి సౌకర్యాలు కూడా లేవు వీరు పొందే అనుమతులు వేరు వీరు నిర్మిస్తున్న భవనాలు వేరు అయినా పర్యవేక్షించే సంబంధిత అధికారులకు ఎలాంటి పట్టింపు ఉండదు. ప్రస్తుతం రాష్ట్రంలో దేశంలో ఇలాంటి బహుళ అంతస్తుల భవనాలలో అనేక రకాల ప్రమాదాలు చోటుచేసుకుని నిర్వాహకులు సామాన్య ప్రజలు మరణించి నప్పటికీ భవిష్యత్తులో ఇలాంటి ప్రమాదాలు జరగకుండా పూర్తి బాధ్యతలు వహిద్దాము అనే పాలకులు అధికారులు లేకపోవడం బాధాకరం శోచనీయాంశం పైగా వీరి కొమ్ము కాస్తూ ప్రభుత్వ నిధులతో వీరి నిర్మాణాల మధ్యన పురపాలక సంఘం నిధులతో మురికి కాలువలు రోడ్లు కూడా చేపట్టినటువంటి పరిస్థితులు చిత్రం ఏమిటంటే వీరు నిర్మిస్తున్నటు వంటి నిర్మాణాలన్నీ కూడా కమర్షియల్ నిర్మాణాలే ఇలాంటి కమర్షియల్ నిర్మాణాల మధ్యన ప్రభుత్వ నిధులతో మౌలిక సదుపాయాలు ఏర్పాటు చేయడం చాలా బాధాకరం ఇకనైనా సంబంధిత అధికారులు మీ నిర్లక్ష్యాన్ని వీడి భవిష్య తరాల ప్రజానీకం సంక్షేమం సౌకర్యం కోసం వీరు చేస్తున్న అక్రమాలకు ఆక్రమణకు అడ్డుకట్ట వేయండి. జహీరాబాద్ లో అక్రమాలకు పాల్పడే వారికి ఒక దిక్సూచిగా వ్యవహరించి జవాబుదారులుగా నిలవండి ఈ కార్యక్రమంలో జాగో తెలంగాణ కార్యవర్గ సభ్యులు మహమ్మద్ ఇమ్రాన్ పి.అరవింద్ మాదినం శివప్రసాద్ ప్యార్ల దశరథ్ ఎస్. పండరినాథ్ పాల్గొన్నారు.

# నల్లవాగు ప్రాజెక్టు నీటిని వెంటనే విడుదల చేయాలి

**ప్రభుత్వ నిర్లక్ష్యంతో రైతులు ఇబ్బందులు -- మాజీ ఎమ్మెల్యే మహారెడ్డి భూపాల్ రెడ్డి**



**కల్హే ర్ /సిర్గాపూర్, ఆగస్టు 3 ప్రజా జ్యోతి.** కల్హే ర్ /సిర్గాపూర్ మండలంలోని నల్లవాగు ప్రాజెక్టు నీటిమట్టం 89 లెవెల్‌కు చేరుకున్నప్పటికీ సాగునీటిని విడుదల చేయకపోవడం ప్రభుత్వ నిర్లక్ష్యానికి నిదర్శనమని మాజీ ఎమ్మెల్యే మహారెడ్డి భూపాల్ రెడ్డి విమర్శించారు. సోమవారం ఆయన మాట్లాడుతూ, నల్లవాగు ప్రాజెక్టు పరిధిలోని వేలాది ఎకరాల ఆయకట్టు రైతులు సాగునీటి కోసం ఎదురు చూస్తున్నారని తెలిపారు. ప్రస్తుతం పంటల సాగుకు అత్యవసరంగా నీటి అవసరం ఉన్నందున ప్రభుత్వం ఆలస్యం చేయకుండా వెంటనే ప్రాజెక్టు నుంచి నీటిని విడుదల చేసి రైతుల పంటలను కాపాడాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా జిల్లాలో రైతులు యూరియా ఎరువుల కొరతతో ఇబ్బందులు పడుతున్నారని పేర్కొన్నారు. యూరియా కొరతను వెంటనే నివారించి రైతులకు సకాలంలో ఎరువులు అందేలా చర్యలు చేపట్టాలని ప్రభుత్వాన్ని కోరారు. అలాగే వ్యవసాయానికి ఎలాంటి ఆటంకం కలగకుండా నిరంతర విద్యుత్ సరఫరా కల్పించాలని విజ్ఞప్తి చేశారు. రైతుల సమస్యలను ప్రభుత్వం అత్యవసరంగా పరిగణించి సాగునీటి విడుదలతో పాటు ఎరువులు, విద్యుత్ సరఫరా అంశాలపై తక్షణ చర్యలు తీసుకోవాలని మహారెడ్డి భూపాల్ రెడ్డి డిమాండ్ చేశారు.

## చెట్లే తరగతి గది.. వర్షమొస్తే చెరువే స్కూలు!

**తరగతి గదుల కొరతతో కృష్ణాపూర్ జడ్పీ, ఎంపీపీ పాఠశాలల విద్యార్థుల అవస్థలు**





**కల్హే ర్ 3: ప్రజా జ్యోతి** కల్హేర్ మండలంలోని కృష్ణాపూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలల్లో తరగతి గదుల కొరత కారణంగా విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. సరిపడా గదులు లేకపోవడంతో విద్యార్థులు చెట్ల కింద, వరండాల్లోనే చదువుకోవాల్సిన పరిస్థితి నెలకొంది. మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో 186 మంది, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 120 మంది విద్యార్థులు చదువుతున్నారు. ఇటీవల నిర్వహించిన బడిబాట కార్యక్రమం ద్వారా ఖానాపూర్ (కే)తో పాటు పరిసర తాండాల నుంచి ఎక్కువ మంది విద్యార్థులు పాఠశాలలో చేరడంతో విద్యార్థుల సంఖ్య పెరిగింది. అయితే అందుకు అనుగుణంగా అదనపు తరగతి గదులు లేకపోవడంతో ఉపాధ్యాయులు చెట్ల కింద, వరండాల్లోనే పాఠాలు బోధించాల్సి వస్తోందని తెలిపారు. ఇక వర్షం కురిసిన సమయంలో పాఠశాల ఆవరణ మొత్తం నీటితో నిండిపోయి చెరువును తలపించే పరిస్థితి ఏర్పడుతోంది. దీంతో విద్యార్థులు తరగతులకు హాజరుకావడంలో, పాఠాలు వినడంలో మరింత ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. వెంటనే అదనపు తరగతి గదుల నిర్మాణంతో పాటు పాఠశాల ఆవరణలో నీటి నిల్వ సమస్యను పరిష్కరించాలని విద్యార్థుల తల్లిదండ్రులు, గ్రామస్థులు కోరుతున్నారు.

**ఎంఈఓ స్పందన**

ఈ విషయమై కల్హేర్ మండల విద్యాశాఖ అధికారి (ఎంఈఓ) బొర్రా సురేష్ను వివరణ కోరగా, మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలకు అదనపు గది అవసరమని పాఠశాల నుంచి విన్నపం అందినట్లు తెలిపారు. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నెలకొన్న పరిస్థితిని స్వయంగా తనిఖీ చేసి అవసరమైన చర్యలు తీసుకుంటామని ఆయన వెల్లడించారు.౦౦

## అభివృద్ధి సంక్షేమంలో రాష్ట్రాన్ని దేశానికే ఆదర్శంగా తీర్చిదిద్దేందుకు కూటమి ప్రభుత్వం కృషి

**బద్వేలు** : బద్వేలు నియోజకవర్గం,అట్లూరు మండలం,అట్లూరు క్రాస్ రోడ్ లో సోమవారం నిర్వహించిన ఇంటింటి ప్రచార కార్యక్రమంలో భాగంగా తెలుగుదేశం పార్టీ ఇన్‌చార్జి మంచూరు సూర్యనారాయణ రెడ్డి ప్రజలను నేరుగా కలిసి గత రెండేళ్లలో ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ పథకాల గురించి వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రజల సమస్యలను స్వయంగా తెలుసుకుని, అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ పథకాలు అందేలా

# 1వ తేదీన నే కాంట్రాక్ట్ కార్మికులకు వేతనాలు ఇవ్వాలి






**ఏఐటీయూసీ డివిజన్ కార్యదర్శి కె నర్సింలు డిమాండ్**

**జహీరాబాద్, ఆగస్టు 03(ప్రజా జ్యోతి న్యూస్)** మున్సిపల్ కాంటాక్ట్ కార్మికులకు సంబంధించి ఒకటో తేదీననే వేతనాలు చెల్లించలని సోమవారం మునిసిపల్ కార్యాలయం ముందు ఏఐటీయూసీ ఆధ్వర్యంలో ధర్నా నిర్వయించి కమిషనర్ ప్రభాకర్ గారికి వినతి పత్రం సమర్పించడం జరిగింది అనంతరం మున్సిపల్ వర్కర్స్ యూనియన్ ప్రెసిడెంట్ కె నర్సిములు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం పెంచిన వేతనాల్ని వెంటనే అమలు చేయాలని జహీరాబాద్ మున్సిపల్ కార్యాలయంలో విధులు నిర్వహిస్తున్న కాంట్రాక్ట్ కార్మికుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని కార్మికులకు మే నెల మాసం యొక్క వేతనము ఇంత వరకు ఇవ్వలేదని మరియు అదే విధంగా రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించిన ప్రకారంగా కాంట్రాక్ట్ కార్మికులకు మరియు ఔట్సోర్సింగ్ కార్మికులకు ఒకటవ తేదీనే వేతనాలు ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వం జీవో పాస్ చేయడం జరిగింది కానీ వేరే మున్సిపాలిటీలో ఒకటవ తేదీన్నే కార్మికులకు వేతనాలు ఇవ్వడం జరుగుతుంది. మన జహీరాబాద్ మునిసిపల్ కార్మికులకు మాత్రం ఒకటవ తేదీన వేతనాలు అందడం లేదని వేరే మునిసిపాటిల్లో గత రెండు నెలలుగా 1వ తేదీన్నే వేతనాలు అందుతున్నాయికానీ మన మున్సిపాలిటీలో కార్మికులకు ఒకటో తేదీన వేతనాలు అందడం లేదని అదేవిధంగా నాలుగు నెలలకు సంబంధించిన పిఎఫ్ మరియు ఈఎస్ఐ డబ్బులు ఆ యొక్క సంస్థలకు చెల్లించడం లేదు కార్మికులు అనారోగ్యంగా ఉన్నప్పుడు హాస్పిటల్ కు వెళ్ళడానికి ఇబ్బంది అవుతుందని ఆవేదన వ్యక్తం చేశారు అందుకని వెంటనే ఆ యొక్క బకాయి ఉన్న పీఎఫ్ ఈఎస్ఐ డబ్బులు ఆ యొక్క సంస్థలకు చెల్లించాలని అదేవిధంగా కాంట్రాక్ట్ కార్మికులకు యూనిఫామ్స్ ఇస్తామని చెప్పడం జరిగింది. వాటిని కూడా వెంటనే కార్మికులకు యూనిఫామ్స్ అంద జేయాలని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం కార్మికులకు వేతనాలు పెంచుతున్నామని చెప్పి కార్మికుల వేతనాల నుంచి కోతలు విధిస్తున్నారని ప్రభుత్వం గొప్పలు చెప్పడంలో విఫ్లమైందని ఆయన నా అన్నారు కార్మికులు ఇబ్బందులు పడుతున్నటువంటి వారికి సంబంధించిన బకాయిలను వెంటనే విడుదల చేయాలని వారికి రావలసిన బెనిఫిట్స్ వెంటనే ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించినటువంటి కనీస వేతనాలు అమలు చేయాలని పెంచిన జీతాలను వెంటనే కార్మికులకు ఇవ్వాలని కార్మికులకు ఐడీ కార్డ్స్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఒక ప్రక్కన మున్సిపాల్ సిడిఎంఎ కార్మికులకు సంబంధించిన వేతనాలను ఆపకూడదని ఆదేశాలిచ్చిన అధికారులు మాత్రం వాటిని తుంగలో తొక్కి వారి ఇష్టం వచ్చిన సమయంలో వేతనాలు ఇస్తున్నారని మే నెలకు సంబంధించిన వేతనం ఇంతవరకు రాలేదని వారు చెప్పుకొచ్చారు. వెంటనే సమస్యల్ని పరిష్కరించకుంటే జిల్లా కలెక్టర్ మరియు సిడిఎంఎ దృష్టికి తీసుకు వెళ్తామని ఆయన ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో గౌస్, నర్సింలు,దత్తు రాములు. దత్తు రెడ్డి, నిరంజన్ రెడ్డి, రమేష్, వీరన్న, శంకర్, సిద్ధన్న, నరేష్, శేఖర్, అజయ్, షాకీర్. తదితరులు పాల్గొన్నారు.

# జీపీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

**ఎంపీడీవో కార్యాలయం ఎదుట సీఐటీయూ ధర్నా..**

**ఆగస్టు 10 జైల్ భరోకు సిద్ధం కావాలని పిలుపు**



**అందోల్, ఆగస్టు 3 (ప్రజాజ్యోతి):** గ్రామపంచాయతీ కార్మికుల పెండింగ్ సమస్యలను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ సీఐటీయూ వట్‌పల్లి మండల కమిటీ ఆధ్వర్యంలో సోమవారం ఎంపీడీవో కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. అనంతరం అధికారులకు వినతిపత్రం అందజేశారు. దీనికి ముందు మండలంలోని సీఐటీయూ ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించి, కార్మికుల సమస్యలు, భవిష్యత్ కార్యాచరణపై చర్చించారు. ఈ సందర్భంగా సీఐటీయూ వట్‌పల్లి మండల కార్యదర్శి ఎర్రోళ్ల మహేష్ మాట్లాడుతూ.. గ్రామపంచాయతీ కార్మికులకు నెల తరబడి పెండింగ్‌లో ఉన్న వేతనాలను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. కార్మికులకు ఈఎస్ఐ, పీఎఫ్ సౌకర్యాలు కల్పించడంతో పాటు గౌరవ వేతనం అమలు చేయాలని కోరారు. విధుల నిర్వహణకు అవసరమైన మాస్కులు, గ్లౌజులు, యూనిఫాంలు, బూట్లు, బెల్లం వంటి రక్షణ సామగ్రిని అందించాలని, విధుల నుంచి తొలగించిన కార్మికులను తిరిగి ఉద్యోగాల్లోకి తీసుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. డిమాండ్లను ప్రభుత్వం పట్టించుకోకపోతే సీఐటీయూ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. అలాగే ఆగస్టు 10న నిర్వహించనున్న జైల్ భరో కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు సీఐటీయూ అనుబంధ సంఘాల నాయకులు, కార్మికులు భారీ సంఖ్యలో పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వీవోఏల సంఘం జిల్లా నాయకులు నరేందర్ గౌడ్, జీపీ కార్మికుల సంఘం జిల్లా కోశాధికారి మహేష్, వీవోఏల సంఘం మండల నాయకులు సంజీవులు, జీపీ కార్మికులు లాలయ్య, స్వప్న, గంగయ్య, బాలమణి, రాములు, కాజా తదితరులు పాల్గొన్నారు.

## దెబ్బతిన్న రహదారులను వెంటనే మరమ్మతు చేయాలి

-రోడ్ల మరమ్మతులు చేపట్టాలని బీఎస్పీ డిమాండ్



నారాయణఖేడ్, ప్రజాజ్యోతి ఆగస్టు 3: నారాయణఖేడ్ నియోజకవర్గంలోని దెబ్బతిన్న రహదారులను వెంటనే మరమ్మతు చేయాలని డిమాండ్ చేస్తూ బహుజన సమాజ్ పార్టీ బీఎస్పీ ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహం వద్ద సోమవారం నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా బీఎస్పీ నారాయణఖేడ్ నియోజకవర్గ అధ్యక్షుడు అనుముల తుకారాం మాట్లాడుతూ.. నారాయణఖేడ్ నియోజకవర్గం పరిధిలోని మనూర్, నగల్గిద్ద, సిర్గాపూర్, కంగ్టి, కల్హేర్ మండలలోని ఆయా గ్రామాల రహదారులు పూర్తిగా దెబ్బతిని ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రతిరోజూ రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నప్పటికీ అధికారులు, ప్రజాప్రతినిధులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని విమర్శించారు. నారాయణఖేడ్ పట్టణంలోని ప్రధాన రహదారులు కూడా గుంతలమయంగా మారి ప్రజల ప్రాణాలకు ముప్పుగా మారాయని, అత్యవసర పరిస్థితుల్లో అంబులెన్స్‌లు సకాలంలో చేరలేని పరిస్థితి నెలకొందని పేర్కొన్నారు. దెబ్బతిన్న అన్ని రహదారులను అత్యవసర ప్రాతిపదికన మరమ్మతు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బీఎస్పీ నాయకులు మలికి దొడ్డి, పండరి లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

## ఎస్ఐఆర్ విజయవంతానికి రాజకీయ పార్టీల ప్రతినిధులు క్రియాశీలకంగా సహకరించాలి

-మొదటిపేజీ తరువాయి

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, భారత ఎన్నికల సంఘం ఎన్యూమరేషన్ ఫారాల సమర్పణ గడువును ఆగస్టు 10 వరకు పొడిగించిందని తెలిపారు. ఇప్పటివరకు ఫారాలు సమర్పించని అర్హులైన ఓటర్లు వెంటనే తమ బూత్ స్థాయి అధికారి (బీఎల్వో)కి లేదా సంబంధిత హెల్ప్‌డెస్క్‌లో ఫారాలు అందజేయాలని కోరారు. జిల్లాలో ఎన్యూమరేషన్ ఫారాల డిజిటలైజేషన్ ప్రక్రియ సగటున 78.50 శాతం పూర్తయిందని తెలిపారు. నిర్ణీత గడువులోగా డిజిటలైజేషన్ పూర్తి చేయడానికి నిరంతర పర్యవేక్షణతో చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. ఎన్నికల సంఘం మార్గదర్శకాల మేరకు పోలింగ్ కేంద్రాల రేషనలైజేషన్ (పునర్వ్యవస్థీకరణ) ప్రక్రియ కూడా చేపట్టనున్నట్లు తెలిపారు. అలాగే ఓటరు జాబితాలో గుర్తించిన వ్యత్యాసాల (అనామలీస్)కు సంబంధించి ఆయా ఓటర్లకు నోటీసులు జారీ చేస్తున్నామని చెప్పారు. జిల్లాలో నియోజకవర్గాల వారీగా డిజిటలైజేషన్ పురోగతి వివరాలను వెల్లడిస్తూ, నారాయణఖేడ్‌లో 88 శాతం, ఆందోల్‌లో 87 శాతం, జహీరాబాద్‌లో 81 శాతం, సంగారెడ్డిలో 79 శాతం, పటాన్‌చెరులో 66 శాతం డిజిటలైజేషన్ పూర్తయిందని తెలిపారు. సమావేశంలో రాజకీయ పార్టీల ప్రతినిధులు జిల్లాలో ఎస్ఐఆర్ కార్యక్రమం సజావుగా కొనసాగుతున్న తీరుపై సంతృప్తి వ్యక్తం చేశారు. తమ పరిశీలనలో గుర్తించిన పలు అంశాలను జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చి, కార్యక్రమాన్ని మరింత సమర్థవంతంగా నిర్వహించేందుకు పలు సూచనలు చేశారు. ఈ సమావేశంలో అడిషనల్ కలెక్టర్లు సంగీత, పాండు, ఈఆర్వోలు, గుర్తింపు పొందిన వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు, ఎన్నికల విభాగం అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ఓటర్ల డిజిటలైజేషన్‌లో నాణ్యత, పర్యవేక్షణకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలి

పోలింగ్ స్టేషన్ల హేతుబద్ధీకరణను పకడ్బందీగా చేపట్టాలి

జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్




**సంగారెడ్డి ప్రజా జ్యోతి ఆగస్టు 3:,** స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్ఐఆర్) ప్రక్రియలో ఓటర్ల వివరాల డిజిటలైజేషన్‌ను ఖచ్చితత్వం, నాణ్యతతో పూర్తి చేసి పారదర్శకమైన, తప్పులు లేని ఓటరు జాబితాను రూపొందించాలని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ అధికారులను ఆదేశించారు. సోమవారం రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి హైదరాబాద్ నుంచి సంబంధిత ఉన్నతాధికారులతో కలిసి అన్ని జిల్లాల కలెక్టర్లతో స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్‌పై వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి సమీక్షించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ, బీఎల్‌వో యాప్‌లో ప్రతి ఓటరు వివరాన్ని ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా నమోదు చేయాలని సూచించారు. ప్రతి ఓటరికి సంబంధించిన ఫొటోను తప్పనిసరిగా పరిశీలించి ఫొటో మిస్‌మ్యాచ్‌లు లేకుండా ఖచ్చితత్వంతో నమోదు చేయాలని, ఫొటో ధృవీకరణలో ఎలాంటి నిర్లక్ష్యానికి తావివ్వొద్దని స్పష్టం చేశారు. గైర్హాజరైన, వలస వెళ్లిన, మృతి చెందిన ఓటర్ల వివరాలను క్షుణ్ణంగా పరిశీలించి నిబంధనల ప్రకారం నమోదు చేయాలని ఆదేశించారు. బీఎల్‌వోలు, ఈఆర్‌వోలు రాజకీయ పార్టీల ప్రతినిధులతో నిర్వహించిన సమావేశాలకు సంబంధించిన వివరాలను సంబంధిత పోర్టల్‌లో తప్పనిసరిగా అప్‌లోడ్ చేయాలని సూచించారు. ఓటర్లకు మరింత సౌకర్యం కల్పించే విధంగా పోలింగ్ స్టేషన్ల హేతుబద్ధీకరణ (రేషనలైజేషన్)ను పకడ్బందీ ప్రణాళికతో చేపట్టాలని తెలిపారు. హేతుబద్ధీకరణలో ఒకే కుటుంబానికి చెందిన ఓటర్లు సాధ్యమైనంత వరకు ఒకే పోలింగ్ స్టేషన్ పరిధిలో ఉండేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.

వీడియో కాన్ఫరెన్స్ అనంతరం జిల్లా కలెక్టర్ సంబంధిత అధికారులతో మాట్లాడుతూ, ఎస్ఐఆర్ ప్రక్రియను నిర్దేశిత గడువులోగా నాణ్యత, పారదర్శకతతో పూర్తి చేయాలని ఆదేశించారు. డిజిటలైజేషన్ ప్రక్రియను వేగవంతం చేస్తూనే ప్రతి నమోదు, ప్రతి ఫొటో, ప్రతి ధృవీకరణలో అత్యంత జాగ్రత్తలు తీసుకోవాలని, పోలింగ్ స్టేషన్ల హేతుబద్ధీకరణను పకడ్బందీగా చేపట్టాలనీ, ఎలాంటి పొరపాట్లకు తావివ్వకుండా అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్లు సంగీత, పాండు, ఈఆర్‌వోలు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## స్వాతంత్రదినోత్సవ వేడుకల సందర్బంగా అన్ని శాఖలు నివేదికలు ఇవ్వాలి

**జయశంకర్ భూపాలపల్లి** స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను పురస్కరించుకుని జిల్లాలోని అన్ని ప్రభుత్వ శాఖలు తమ ప్రగతి నివేదికలను ఈ నెల 7వ తేదీ నాటికి అందజేయాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ ఆదేశించారు.? కలెక్టర్ కార్యాలయ సమావేశపు హాలులో సోమవారం స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల నిర్వహణ, ఏర్పాట్లపై జిల్లాలోని అన్ని శాఖల అధికారులతో కలెక్టర్ సమీక్షా సమావేశం నిర్వహించారు.?ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఆయా శాఖల ద్వారా సాధించిన పురోగతి, అమలు చేసిన సంక్షేమ, అభివృద్ధి పథకాలకు సంబంధించిన పూర్తి నివేదికలను ఆగస్టు 7లోగా డిపిఆర్ఓకు అందించాలని ఆదేశించారు. స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను అత్యంత

## మారేపల్లి,తొగర్‌పల్లి పాఠశాలను అకస్మిక తనిఖీ చేసిన తహసీల్దార్ అశోక్.

ఎంపీడీఓ, ఎంఈఓతో కలిసి విద్యా సంస్థల పరిశీలన.



**కొండాపూర్ ప్రజా జ్యోతి** కొండాపూర్ మండల తహసీల్దార్ అశోక్, ఎంపీడీఓ, మండల విద్యాధికారి (ఎంఈఓ)తో కలిసి మండలంలోని మారేపల్లి గ్రామ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల ఎంపీపీ ఎస్, తొగర్‌పల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలను సోమవారం తనిఖీ చేశారు.ఈ సందర్భంగా పాఠశాలల్లో విద్యార్థుల హాజరు, తరగతి గదుల నిర్వహణ, మధ్యాహ్న భోజన పథకం అమలు, తాగునీరు, పారిశుద్ధ్యం, విద్యా ప్రమాణాలు తదితర అంశాలను అధికారులు పరిశీలించారు. విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించడంతో పాటు ప్రభుత్వ సంక్షేమ పథకాలు సక్రమంగా అమలు కావాలని సంబంధిత అధికారులకు సూచించారు. పాఠశాలల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని, విద్యార్థుల భద్రతకు ప్రాధాన్యత ఇవ్వాలని, విద్యా ప్రమాణాలను మరింత మెరుగుపరిచేందుకు అవసరమైన చర్యలు చేపట్టాలని తహసీల్దార్ సూచించారు.ఈ తనిఖీలో ఎంపీడీఓ, సౌమ్య శ్రీ మండల విద్యాధికారి దశరథ్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## 7వ వార్డులో ఎల్ఈడీ లైట్ల ఏర్పాటు

– కౌన్సిలర్ విజయ్ బుజ్జి



**నారాయణఖేడ్, ప్రజాజ్యోతి ఆగస్టు 3:** నారాయణఖేడ్ మున్సిపాలిటీ పరిధిలోని 7వ వార్డులో ప్రజల సౌకర్యార్థం ఎల్ఈడీ వీధి దీపాలను ఏర్పాటు చేసినట్లు వార్డు కౌన్సిలర్ విజయ్ బుజ్జి తెలిపారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..వార్డులో రాత్రి వేళల్లో ప్రజలు ఇబ్బందులు ఎదుర్కోకుండా, వీధులు వెలుగులతో నిండేలా ఎల్ఈడీ లైట్లను ఏర్పాటు చేశామని అన్నారు. ప్రజలకు మెరుగైన మౌలిక సదుపాయాలు అందించడమే తమ లక్ష్యమని పేర్కొన్నారు. వార్డు అభివృద్ధికి అవసరమైన పనులను దశలవారీగా చేపడుతూ, ప్రజల సమస్యలను పరిష్కరించేందుకు ఎల్లప్పుడూ కృషి చేస్తామని తెలిపారు.

## టీయూడబ్ల్యూజే (ఐజేయూ) సంగారెడ్డి జిల్లా ఎలక్ట్రానిక్ మీడియా ఆర్గనైజింగ్ సెక్రటరీగా జి. సంతోష్ కుమార్



**సంగారెడ్డి (ప్రజా జ్యోతి)** టీయూడబ్ల్యూజే (ఐజేయూ) సంగారెడ్డి జిల్లా కార్యవర్గ సమావేశం సదాశివపేట ఎస్ వి ఎస్ బ్యాంకెట్ హాల్ లో ఘనంగా జరిగింది. ఈ సమావేశంలో ఎలక్ట్రానిక్ మీడియా ఆర్గనైజింగ్ సెక్రటరీగా ఉమ్మడి మెదక్ జిల్లా రాజ్ న్యూస్ స్టాఫ్ రిపోర్టర్ జి. సంతోష్ కుమార్ నియమితులయ్యారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఉపాధ్యక్షులు ఫైసల్, జిల్లా ఎలక్ట్రానిక్ మీడియా అధ్యక్షులు సయ్యద్ ఆసిఫ్, జిల్లా ప్రధాన కార్యదర్శి బసవేశ్వర్ నియామక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా సంతోష్ కుమార్ మాట్లాడుతూ, తనపై విశ్వాసం ఉంచి బాధ్యతలు అప్పగించిన యూనియన్ రాష్ట్ర, జిల్లా నాయకత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. జర్నలిస్టుల సంక్షేమం, యూనియన్ బలోపేతం, ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్టుల సమస్యల పరిష్కారం కోసం నిబద్ధతతో పనిచేస్తానని చెప్పారు. తనపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకునేందుకు ఎల్లప్పుడూ కృషి చేస్తానని పేర్కొన్నారు. ఈ నియామకంపై జిల్లా వ్యాప్తంగా పలువురు జర్నలిస్టులు, యూనియన్ నాయకులు సంతోష్ కుమార్‌కు అభినందనలు తెలియజేశారు.

## ఆషాఢంలో గోరింటాకు... ఆచారంలో ఆరోగ్య రహస్యం..!

చెర్ల గోపులారం అంగన్వాడిలో చిన్నారులతో ఘనంగా గోరింటాకు వేడుక...

అంగన్వాడి టీచర్ అనసూయ



**కొండాపూర్ ప్రజా జ్యోతి** ఆషాఢ మాసం సందర్భంగా కొండాపూర్ మండలంలోని చెర్ల గోపులారం అంగన్వాడి కేంద్రంలో సోమవారం చిన్నారి ఆడపిల్లలతో సంప్రదాయబద్ధంగా గోరింటాకు వేడుక నిర్వహించారు. చిన్నారులకు మన సంస్కృతి, సంప్రదాయాలతో పాటు వాటి వెనుక ఉన్న ఆరోగ్య ప్రయోజనాలను తెలియజేయాలనే ఉద్దేశంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు అంగన్వాడి టీచర్ అనసూయ తెలిపారు.

ఆషాఢ మాసంలో ఆడపిల్లలు గోరింటాకు పెట్టుకోవడం మన తెలుగు సంప్రదాయంలో ప్రత్యేక ఆచారమని, వేసవి అనంతరం వర్షాకాలం ప్రారంభమై వాతావరణం చల్లబడే సమయంలో శరీరం కొత్త వాతావరణానికి అనుకూలంగా మారేందుకు గోరింటాకు ఉపయోగపడుతుందని ఆమె వివరించారు. గోరింటాకు వల్ల శరీరంలోని వేడి తగ్గి చల్లదనాన్ని కలిగించడంతో పాటు చేతులకు సహజ సౌందర్యం కూడా చేకూరుతుందని తెలిపారు.

ఈ సందర్భంగా చిన్నారులు ఉత్సాహంగా గోరింటాకు పెట్టించుకోగా, వారి తల్లులు, మహిళలు పాల్గొని కార్యక్రమాన్ని ఆనందంగా నిర్వహించారు. చిన్నారులకు మన సంస్కృతి, సంప్రదాయాలను పరిచయం చేసే ఇలాంటి కార్యక్రమాలు అభినందనీయమని పలువురు అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయురాలు పద్మ. ఆయా నిరూప పిల్లల తల్లులు పాల్గొన్నారు.

# మహిళలకు ఉపాధి దిశగా కన్సాన్‌పల్లిలో స్కూల్ యూనిఫాం స్టిచ్చింగ్ సెంటర్ ప్రారంభం



**అందోలు, ఆగస్టు 3 (ప్రజాజ్యోతి):** గ్రామీణ మహిళలకు ఉపాధి అవకాశాలు కల్పించేందుకు కన్సాన్‌పల్లి గ్రామాఖ్య సంఘం ఆధ్వర్యంలో స్కూల్ యూనిఫాం స్టిచ్చింగ్ సెంటర్‌ను సోమవారం ప్రారంభించారు. గ్రామ సర్పంచ్ సునీత మహిపాల్, జిల్లా డీపీఎం రమేష్ కలిసి శిక్షణ కేంద్రాన్ని ప్రారంభించి, మహిళలకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా డీపీఎం రమేష్ మాట్లాడుతూ. గ్రామంలో స్కూల్ యూనిఫాం స్టిచ్చింగ్ సెంటర్ ఏర్పాటు చేయడం ద్వారా టైలరింగ్‌లో నైపుణ్యం ఉన్న స్వయం సహాయక సంఘాల సభ్యులకు స్వల్పకాలిక ఉపాధి లభిస్తుందని తెలిపారు. మహిళల ఆర్థికాభివృద్ధికి ఇలాంటి కార్యక్రమాలు ఎంతగానో దోహదపడతాయని పేర్కొన్నారు. కేంద్రం ఏర్పాటు చేసేందుకు ముందుకు వచ్చిన నిర్వాహకురాలు భూలక్ష్మిని అభినందించారు. స్వయం సహాయక సంఘాల సభ్యులు ఐక్యంగా ముందుకు సాగితే ఉపాధి, స్వయం ఉపాధి అవకాశాలు మరింత విస్తరిస్తాయని, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని చిన్న చిన్న వ్యాపారాలు ప్రారంభించాలని ఆయన సూచించారు. మహిళల సాధికారతకు రాష్ట్ర ప్రభుత్వం, గ్రామాఖ్య సంఘాలు అండగా ఉంటాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎపిఎం దేవేందర్, సీసీ సత్యనారాయణ, వీవోఏలు రేణుక, ఆంజనేయులు, గ్రామ సంఘం అధ్యక్షురాలు విజయ, వరలక్ష్మి, స్టిచ్చింగ్ సెంటర్ నిర్వాహకురాలు భూలక్ష్మి, సుకన్య, స్వయం సహాయక సంఘాల సభ్యులు తదితరులు పాల్గొన్నారు. కొత్తగా ప్రారంభమైన ఈ కేంద్రం ద్వారా గ్రామ మహిళలకు ఉపాధితో పాటు నైపుణ్యాభివృద్ధి అవకాశాలు లభిస్తాయని నిర్వాహకులు ఆశాభావం వ్యక్తం చేశారు.

# ఆపత్కాలంలో కుటుంబానికి అండగా నిలిచేది జీవిత బీమా

ప్రతి కుటుంబం జీవిత బీమాపై అవగాహన పెంచుకోవాలి

బైండ్ల అశోక్. ఎ.డి.బి.ఎం



**కల్వ్ ర్. 3.ఆగస్టు. ప్రజా జ్యోతి** జీవితంలో ఎప్పుడు ఎలాంటి పరిస్థితులు ఎదురవుతాయో ఎవరికీ తెలియదు. అలాంటి అనుకోని ఆపత్కాలంలో కుటుంబానికి ఆర్థిక రక్షణ కల్పించే అత్యంత ముఖ్యమైన సాధనం జీవిత బీమా అని వై. బి డి. ఎం ఇన్సూరెన్స్ సెక్టార్‌కు చెందిన బైండ్ల అశోక్ పేర్కొన్నారు.

జీవించి ఉన్నంతకాలం జీవిత బీమా అవసరం అనిపించకపోయినా, కుటుంబానికి ఆదారమైన వ్యక్తి లేని సమయంలో వారి భవిష్యత్తుకు ఆర్థిక భరోసా కల్పించేది బీమానేనని ఆయన వివరించారు. ఉద్యోగం లేదా వ్యాపార నిమిత్తం కొద్ది రోజుల పాటు బయటకు వెళ్లినప్పుడు కుటుంబ ఖర్చుల కోసం డబ్బు ఇచ్చి వెళ్తామని, కానీ శాశ్వతంగా తిరిగి రాని పరిస్థితి ఏర్పడితే కుటుంబ భవిష్యత్తు కోసం ముందుగానే జీవిత బీమా వంటి రక్షణను ఏర్పాటు చేసుకోవాలని సూచించారు.

వాహనాలు, మొబైల్ ఫోన్లు వంటి వస్తువులకు బీమా చేయించుకునే ప్రజలు, కుటుంబానికి ఆధారమైన తమ జీవితానికి కూడా బీమా చేయించుకోవడం ఎంతో అవసరమని ఆయన తెలిపారు.

జీవిత బీమా ప్రధాన ప్రయోజనాలు

కుటుంబానికి ఆర్థిక భద్రత కల్పిస్తుంది.

గృహ రుణాలు, వ్యక్తిగత రుణాల వంటి అప్పుల భారాన్ని తగ్గించడంలో సహాయపడుతుంది.

పిల్లల విద్య, కుటుంబ అవసరాలకు ఆర్థిక తోడ్పాటు అందిస్తుంది.

ఆదాయపు పన్ను చట్టంలోని వర్తించే నిబంధనల ప్రకారం పన్ను ప్రయోజనాలు పొందే అవకాశం ఉంటుంది.

జీవిత బీమా పాలసీ అనేది పాలసీదారుడు మరియు బీమా సంస్థ మధ్య జరిగే చట్టబద్ధమైన ఒప్పందమని, పాలసీ నిబంధనల ప్రకారం మరణం లేదా మెచ్యూరిటీ సమయంలో నిర్దేశిత మొత్తాన్ని నామినీకి అందజేస్తారని ఆయన వివరించారు.

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సామాజిక భద్రత దృష్ట్యా వివిధ బీమా పథకాలను అమలు చేస్తున్నాయని, అలాగే భారత బీమా నియంత్రణ మరియు అభివృద్ధి ప్రాధికార సంస్థ (ఐఆర్డై ) అనుమతితో అనేక బీమా సంస్థలు జీవిత బీమా సేవలను అందిస్తున్నాయని తెలిపారు. ప్రతి కుటుంబం తమ అవసరాలకు తగిన జీవిత బీమా పాలసీని ఎంచుకుని భవిష్యత్తును సురక్షితం చేసుకోవాలని ఆయన పిలుపునిచ్చారు.

# టీయూడబ్ల్యూజేయూ జిల్లా కమిటీలో అందోల్‌కు సముచిత స్థానం

కీలక పదవుల్లో నియోజకవర్గ జర్నలిస్టులు..

హర్షం వ్యక్తం చేసిన మీడియా వర్గాలు



**అందోల్, ఆగస్టు 3 (ప్రజాజ్యోతి):** తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్--ఐజేయూ (టీయూడబ్ల్యూజేయూ) సంగారెడ్డి జిల్లా కమిటీలో అందోల్ నియోజకవర్గానికి విశేష ప్రాధాన్యం దక్కింది. జిల్లా కార్యవర్గంలో పలువురు జర్నలిస్టు నాయకులకు కీలక బాధ్యతలు అప్పగించడం నియోజకవర్గ మీడియా వర్గాల్లో ఆనందాన్ని నింపింది.

సోమవారం సదాశివపేట ప్రెస్ క్లబ్‌లో జిల్లా అధ్యక్షుడు బండారు యాదగిరి ఆధ్వర్యంలో, రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎం.ఏ. ఫైజల్, జిల్లా ప్రధాన కార్యదర్శి అనిల్, రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు యాదగిరి సమక్షంలో నిర్వహించిన జిల్లా కార్యవర్గ తొలి సమావేశంలో కొత్త కమిటీని ప్రకటించారు. ఈ సందర్భంగా అందోల్ నియోజకవర్గానికి చెందిన జర్నలిస్టులకు వివిధ కీలక పదవులు కేటాయించారు.

అందోలు పట్టణానికి చెందిన ఉలువల రాజును జిల్లా ఉపాధ్యక్షుడిగా నియమించగా, వట్‌పల్లి మండలానికి చెందిన శ్రీశైలం, పుల్కల్ మండలానికి చెందిన శివరత్నంలను జిల్లా ఆర్గనైజేషన్ సెక్రటరీలుగా ఎంపిక చేశారు. అలాగే అందోలు నుంచి అర్షద్, దానంపల్లి సత్యం, సుమన్, వట్‌పల్లి నుంచి జగన్ గౌడ్, చౌటకూర్ నుంచి అజ్మత్ జిల్లా కార్యవర్గ సభ్యులుగా బాధ్యతలు చేపట్టనున్నారు.

జిల్లా కమిటీలో అందోల్ నియోజకవర్గానికి గణనీయమైన ప్రాతినిధ్యం లభించడం పట్ల స్థానిక జర్నలిస్టులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. కొత్తగా బాధ్యతలు చేపట్టనున్న నాయకులు జర్నలిస్టుల సంక్షేమం, హక్కుల పరిరక్షణ, అక్రిడిటేషన్ కార్డుల మంజూరు, సంక్షేమ పథకాల అమలు, వృత్తిపరమైన సమస్యల పరిష్కారానికి సమిష్టిగా కృషి చేస్తామని తెలిపారు.

జిల్లా కమిటీలో అందోల్ ప్రాంతానికి లభించిన ఈ గుర్తింపు స్థానిక జర్నలిస్టుల సేవలకు దక్కిన గౌరవంగా పలువురు అభిప్రాయపడుతున్నారు. కొత్త కార్యవర్గం జిల్లా వ్యాప్తంగా జర్నలిస్టుల సమస్యల పరిష్కారంలో చురుకైన పాత్ర పోషిస్తూ, సంఘాన్ని మరింత బలోపేతం చేస్తుందనే ఆశాభావం జర్నలిస్టులు వ్యక్తంచేస్తున్నారు.

# విద్యుత్ ఆర్టిసన్‌ల సమస్యలపై జేఏసీ పోరుబాట

డీఈకి వినతిపత్రం.. 'సాసా బుక్' గంట గంటకు ఎంట్రీ నిబంధన రద్దు చేయాలని డిమాండ్

ఫోర్త్ ఆపరేటర్, వాచ్‌మెన్ నియామకాలు చేస్తేనే 8 గంటల విధులకు సిద్ధమని స్పష్టం



**అందోల్, ఆగస్టు 3 (ప్రజాజ్యోతి):** విద్యుత్ శాఖ ఆర్టిసన్‌ల దీర్ఘకాలిక సమస్యలను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ తెలంగాణ విద్యుత్ ఆర్టిసన్ ఎంప్లాయీస్ జాయింట్ యాక్షన్ కమిటీ (టీవీఏఈజేఏసీ) ఆధ్వర్యంలో సోమవారం జోగిపేట డివిజన్ కార్యాలయంలో డివిజనల్ ఇంజినీర్ (డీఈ)కు వినతిపత్రం సమర్పించారు. రాష్ట్రవ్యాప్తంగా విద్యుత్ శాఖలో పనిచేస్తున్న ఆర్టిసన్‌లు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వం, యాజమాన్యం వెంటనే పరిష్కరించాలని కోరారు. ఈ సందర్భంగా జేఏసీ నాయకులు మాట్లాడుతూ.. సాసా రీడింగ్ బుక్‌లో గంటగంటకు ఎంట్రీ చేయాలనే నిబంధనను వెంటనే విరమించాలని డిమాండ్ చేశారు. ఫీల్డ్‌లో నిరంతరం విధులు నిర్వహించే ఉద్యోగులకు ఈ విధానం ఆచరణ సాధ్యం కాదని, దీనివల్ల పనిభారం, మానసిక ఒత్తిడి పెరుగుతోందని పేర్కొన్నారు.ల అలాగే డీ--5 నుంచి డీ--8 వరకు పెండింగ్‌లో ఉన్న పదోన్నతులను అమలు చేయాలని, ఖాళీ పోస్టులను భర్తీ చేయాలని, అర్హులైన ఉద్యోగులకు న్యాయం చేయాలని కోరారు. సబ్‌స్టేషన్లలో ఫోర్త్ ఆపరేటర్, వాచ్‌మెన్ పోస్టులను భర్తీ చేస్తే తాము 8 గంటల విధులు నిర్వహించేందుకు సిద్ధంగా ఉన్నామని స్పష్టం చేశారు. ప్రస్తుతం తగిన సిబ్బంది లేకపోవడంతో ఉద్యోగులపై అదనపు పనిభారం పడుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. ఉద్యోగుల సంక్షేమం, సేవా భద్రతకు సంబంధించిన సమస్యలపై ప్రభుత్వం, విద్యుత్ సంస్థల యాజమాన్యం సానుకూలంగా స్పందించాలని కోరిన నాయకులు, డిమాండ్లను పట్టించుకోకపోతే రాష్ట్రవ్యాప్తంగా ఆందోళనలను మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో టీవీఏఈజేఏసీ రాష్ట్ర నాయకులు, వివిధ ఉద్యోగ సంఘాల ప్రతినిధులు, విద్యుత్ శాఖ ఆర్టిసన్‌లు పెద్ద సంఖ్యలో పాల్గొని డీఈకి వినతిపత్రం అందజేశారు.

## నల్లవాగు ప్రాజెక్ట్ రైతుల సమస్యలపై మాజీ బీఆర్ఎస్ ఎమ్మెల్యే తప్పుడు ప్రచారం చేస్తున్నారని కాంగ్రెస్ నాయకుల విమర్శ



**కల్హేర్, ఆగస్టు 3 (ప్రజా జ్యోతి):** నల్లవాగు ప్రాజెక్ట్ రైతుల సమస్యలపై మాజీ బీఆర్ఎస్ ఎమ్మెల్యే మహారెడ్డి భూపాల్ రెడ్డి తప్పుడు ప్రచారం చేస్తున్నారని కాంగ్రెస్ సీనియర్ నాయకులు విమర్శించారు. అధికారం కోల్పోయిన తర్వాత ప్రజల్లో ప్రాధాన్యం పొందేందుకు అనవసర ఆరోపణలు చేస్తూ రైతులను తప్పుదోవ పట్టిస్తున్నారని వారు ఆరోపించారు.ల రాష్ట్ర ప్రభుత్వం ఎల్‌నినో ప్రభావంపై ముందుగానే రైతులను అప్రమత్తం చేసినప్పటికీ, గత వారం రోజులుగా రాష్ట్రవ్యాప్తంగా విస్తారంగా వర్షాలు కురవడంతో నల్లవాగు ప్రాజెక్టులో సుమారు 90 శాతం మేర నీరు చేరిందని తెలిపారు. వర్షాల కారణంగా రైతులు తమ పొలాల్లో వరి నాట్లు పూర్తి చేసుకుని సాగు పనులు సాఫీగా కొనసాగిస్తున్నారని పేర్కొన్నారు.ల ప్రస్తుతం రైతులకు ప్రాజెక్టు నీటి అత్యవసర అవసరం లేని పరిస్థితిలో, నల్లవాగు ప్రాజెక్టు నుంచి వెంటనే నీటిని విడుదల చేయాలంటూ మాజీ ఎమ్మెల్యే చేస్తున్న డిమాండ్ పూర్తిగా రాజకీయ ప్రేరేపితమైందని కాంగ్రెస్ నాయకులు విమర్శించారు. ప్రజలు వాస్తవ పరిస్థితులను గమనిస్తున్నారని, రైతులు ప్రస్తుతం సంతృప్తిగా వ్యవసాయ పనులు నిర్వహిస్తున్నారని అన్నారు. ప్రజా సమస్యల పరిష్కారంపై దృష్టి పెట్టకుండా నిరాధార ఆరోపణలు చేయడం మాజీ ఎమ్మెల్యే లక్ష్యంగా మారిందని కాంగ్రెస్ నాయకులు మండిపడ్డారు.

ఈ సందర్భంగా ఆత్మ చైర్మన్ వినోద్ పాటిల్, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీనివాస్ గౌడ్, జ్ఞానేశ్వర్.గైని దేవదాస్, ఎన్నం నరసింహారెడ్డి, పి. వెంకటరెడ్డి తదితరులు మాట్లాడుతూ, మాజీ ఎమ్మెల్యే మహారెడ్డి భూపాల్ రెడ్డి చేసిన ఆరోపణలు పూర్తిగా నిరాధారమైనవని ఖండించారు.

## కల్హేర్‌లో రోడ్డు ప్రమాదం.. యువకుడు మృతి

**కల్హేర్, ఆగస్టు 3: ప్రజా జ్యోతి** కల్హే ర్ జ మండలంలోని మార్డి గ్రామానికి చెందిన కమ్మరి గణేశ్ (35) రోడ్డు ప్రమాదంలో మృతి చెందారు. స్థానికుల వివరాల ప్రకారం, నారాయణఖేడ్ నియోజకవర్గ పరిధిలోని పెద్ద శంకరంపేట వద్ద జాతీయ రహదారిపై గణేశ్ ప్రయాణిస్తున్న మోటార్‌సైకిల్ అదుపుతప్పి డివైడర్‌ను ఢీకొట్టింది. ఈ



ప్రమాదంలో గణేశ్ తీవ్ర గాయాలపాలై అక్కడికక్కడే మృతి చెందారు. సమాచారం అందుకున్న పోలీసులు సంఘటన స్థలానికి చేరుకుని మృతదేహాన్ని స్వాధీనం చేసుకుని పోస్టుమార్టం నిమిత్తం తరలించారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. యువకుడు అకాల మరణం చెందడంతో మార్డి గ్రామంలో విషాద ఛాయలు అలుముకున్నాయి. కుటుంబ సభ్యులు, బంధువుల రోదనలు హృదయ విదారకంగా మారాయి.

## తరతరాల ఆనవాయితీకి నిలువెత్తు నిదర్శనం..

వర్షాల కోసం ఈశ్వరుడికి జలాభిషేకం

కన్సాన్‌పల్లి గ్రామంలో భక్తిశ్రద్ధలతో ప్రత్యేక పూజలు..

పుష్కల వర్షాలు, సమృద్ధి పంటల కోసం గ్రామస్తుల ప్రార్థనలు



**అందోలు, ఆగస్టు 3 (ప్రజాజ్యోతి):** సంగారెడ్డి జిల్లా అందోలు మండలం కన్సాన్‌పల్లి గ్రామంలో తరతరాలుగా కొనసాగుతున్న ఓ విశిష్ట ఆధ్యాత్మిక సంప్రదాయం మరోసారి ఆవిష్కృతమైంది. గ్రామానికి పుష్కలంగా వర్షాలు కురిసి పంటలు సమృద్ధిగా పండాలని కోరుతూ గ్రామంలోని పురాతన శ్రీ ఈశ్వరాలయంలో సోమవారం గ్రామస్తులందరూ కలిసి శివలింగానికి జలాభిషేకం నిర్వహించారు. చిన్నా--పెద్దా, మహిళలు, యువకులు అనే తేడా లేకుండా ప్రతి ఇంటి నుంచి భక్తులు కడవలతో నీటిని తీసుకొచ్చి గర్భగుడిలోని శివలింగం పూర్తిగా మునిగిపోయే వరకు నీటిని నింపడం విశేషంగా నిలిచింది. ఈ జలాభిషేకం కన్సాన్‌పల్లి గ్రామంలో తరతరాలుగా కొనసాగుతున్న అరుదైన సంప్రదాయం. ఆషాఢమాసంలో నిర్వహించే ఈ ప్రత్యేక పూజకు గ్రామస్తులు అత్యంత ప్రాధాన్యం ఇస్తారు. రోజంతా శివలింగాన్ని నీటిలోనే ఉంచి ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం మరుసటి రోజు గర్భగుడిలోని నీటిని తొలగించి పంచామృతాలతో మహాభిషేకం నిర్వహిస్తారు. అనంతరం గ్రామస్తులు కుటుంబ సభ్యులతో కలిసి పంటచేల వద్దకు వెళ్లి ఆనందంగా గడపడం ఈ సంప్రదాయంలో భాగంగా కొనసాగుతోంది. ఈ విశిష్ట ఆనవాయితీ గురించి

ఆలయ పూజారి ఆనంద్ శర్మ మాట్లాడుతూ.. శివయ్యకు జలాభిషేకం అత్యంత ప్రీతికరమైన పూజ అని, ఈ విధంగా భక్తిశ్రద్ధలతో అభిషేకం చేయడం వల్ల సకాలంలో వర్షాలు కురిసి, గ్రామం సుభిక్షంగా ఉంటుందనే విశ్వాసం పూర్వీకుల కాలం నుంచి కొనసాగుతోందన్నారు.

గ్రామ పెద్దలు మాట్లాడుతూ, ఈ ఆచారం తమ పూర్వీకుల నుంచి సంక్రమించిన విలువైన సంప్రదాయమని, గ్రామ ప్రజల ఐక్యత, రైతాంగ శ్రేయస్సు, ప్రకృతి అనుగ్రహానికి ప్రతీకగా ఈ జలాభిషేకాన్ని భావిస్తామని తెలిపారు. ప్రతి ఆషాఢమాసంలో గ్రామస్తులందరూ ఒకే కుటుంబంలా పాల్గొని ఈ కార్యక్రమాన్ని నిర్వహించడం కన్సాన్‌పల్లి ప్రత్యేకతగా నిలుస్తోందన్నారు.

జలాభిషేకం సందర్భంగా ఆలయ ప్రాంగణం భక్తులతో కిటకిటలాడింది. ప్రత్యేక హారతులు, నైవేద్యాలతో ఆలయం ఆధ్యాత్మిక శోభను సంతరించుకుంది. గ్రామాభివృద్ధి, రైతాంగ సంక్షేమం, సకాలంలో వర్షాలు కురిసి పంటలు సమృద్ధిగా పండాలని భక్తులు పరమేశ్వరుడిని వేడుకున్నారు.

## ఎస్ఐఆర్ డిజిటలైజేషన్ ప్రక్రియను వెంటనే పూర్తి చేయాలి:

**రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి సుదర్శన్ రెడ్డి.**

రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి సుదర్శన్ రెడ్డి ఎస్ఐఆర్ ఎన్యుమరేషన్ ఫారముల డిజిటలైజేషన్ ప్రక్రియపై అన్ని జిల్లాల కలెక్టర్లతో హైదరాబాదు నుంచి సోమవారం సాయంత్రం సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఎస్ఐఆర్ డిజిటలైజేషన్ ప్రక్రియను వెంటనే పూర్తి చేయాలన్నారు. డిజిటలైజేషన్ ప్రక్రియ మొత్తాన్ని పారదర్శకంగా పూర్తి చేయాలన్నారు. ఎటువంటి తప్పులు దొర్లకుండా డిజిటలైజేషన్ చేపట్టాలన్నారు.

## రేపు కల్హేర్‌లో నూతన గ్రంథాలయం ప్రారంభం

ఉదయం 10 గంటలకు ఎమ్మెల్యే డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి చేతుల మీదుగా ప్రారంభోత్సవం

సర్పంచ్ కోడి గంగారాం అధ్యక్షత.. సబ్ కలెక్టర్ ఉమా హారతి, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అంజయ్య హాజరు



**కల్హేర్, ఆగస్టు 3 (ప్రజా జ్యోతి):** కల్హేర్ మండల కేంద్రంలో నూతనంగా నిర్మించిన గ్రంథాలయ భవనాన్ని మంగళవారం ఉదయం 10 గంటలకు ఎమ్మెల్యే డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి ప్రారంభించనున్నారు. గ్రామ సర్పంచ్ కోడి గంగారాం అధ్యక్షతన నిర్వహించే ఈ కార్యక్రమానికి నారాయణఖేడ్ సబ్ కలెక్టర్ ఉమా హారతి, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అంజయ్య ముఖ్య అతిథులుగా హాజరుకానున్నారు. గ్రంథాలయం ప్రారంభంతో విద్యార్థులు, పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్న యువతకు మెరుగైన అధ్యయన వాతావరణం అందుబాటులోకి రానుంది. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు ప్రజాప్రతినిధులు, అధికారులు, విద్యార్థులు, గ్రామస్థులు పెద్ద సంఖ్యలో పాల్గొనాలని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయ సిబ్బంది విజ్ఞప్తి చేశారు.

## ప్రపంచ తల్లిపాల వారోత్సవం ఘనంగా నిర్వహణ



**రాయికోడ్ ఆగస్టు 3 (ప్రజా జ్యోతి):** మండల పరిధిలోని మటూరు గ్రామంలో ప్రపంచ తల్లిపాల వారోత్సవాన్ని సోమవారం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా తల్లిపాల ప్రాముఖ్యతపై అవగాహన కార్యక్రమం నిర్వహించి,నవజాత శిశువులకు జననం జరిగిన వెంటనే తల్లిపాలు ఇవ్వడం వల్ల కలిగే ఆరోగ్య ప్రయోజనాలను వివరించారు.అలాగే తొలి ఆరు నెలల వరకు శిశువుకు తల్లిపాలు మాత్రమే అందించడం ద్వారా సంపూర్ణ పోషకాహారం లభించడంతో పాటు రోగనిరోధక శక్తి పెరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్ నిర్మలమ్మ, గ్రామ సర్పంచ్ అభిబాబి,గ్రామపంచాయతీ కార్యదర్శి జావిద్ భాష,హెడ్మాస్టర్ రాజేంద్ర ప్రసాద్,గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మొహమ్మద్ మక్సూద్,రేషన్ డీలర్ ప్రభాకర్,ఆయమ్మ తుల్జమ్మ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజావాణి అర్జీలను త్వరగా పరిష్కరించాలి

**జయశంకర్ భూపాలపల్లి.** ప్రజావాణి వినతుల పరిష్కారానికి ప్రాధాన్యత ఇవ్వాలని, పెండింగ్ దరఖాస్తులను వచ్చే వారంలోగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ అధికారులను ఆదేశించారు. ?కలెక్టర్ కార్యాలయంలో సోమవారం అన్ని శాఖల జిల్లా అధికారులతో కలిసి ఆయన ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించి, జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ప్రజల నుంచి వినతులను స్వీకరించారు.?ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజావాణిలో మొత్తం 81 దరఖాస్తులు రాగా, వాటిని తక్షణమే పరిష్కరించేలా సంబంధిత శాఖల అధికారులకు ఎండార్స్‌మెంట్